క్లుప్తంగా

క్రీడలతో మానసికోల్లాసం



అచ్చంపేట రూరల్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని అక్కారం, మార్లపాడుతాండతో పాటు పలు గ్రామాల్లో పర్యటించారు. అక్కారంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు జెడ్పీటీసీ మంత్రియానాయక్, గోపాల్ రెడ్డి, రామనాథం, బిక్కుమాండ్ల మనోహర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొల్లాపూర్: సబ్‌డివిజన్ పరిధిలోని కొల్లాపూర్, కోడేరు, పెద్దకొత్తపల్లి, కోడేరు మండలాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏడీఈ చంద్రశేఖర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సింగోటం సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తునట్లు పేర్కొన్నారు. వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

ఆడపిల్లలపై వివక్ష చూపొద్దు

అమ్రాబాద్: ఆడపిల్లలపై వివక్ష చూపొద్దని ఎస్ఓ ఉమాదేవి సూచించారు. గురువారం పదర మండలం రాయలగండి కేజీబీవీలో బేటీ పడావో, బేటీ బచావో పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను చూడాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సువర్ణ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి క్రికెట్ పోటీలు

ఉప్పునుంతల: మండలంలోని కాంసానిపల్లిలో ఈనెల 14వ తేదీ నుంచి నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తునట్లు నిర్వాహకులు చంటి, ఇమాన్యుయేల్, ఆనంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు నగదు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. వివరాలకు సెల్: 9014940258, 9951440408 నంబర్లను సంప్రదించాలని కోరారు.

17న పుస్తకావిష్కరణ

పెద్దకొత్తపల్లి: మండలంలోని చంద్రకల్‌లో రావూరి వనజ రచించిన వేంకటేశ్వర స్వామి శతక పుస్తకాన్ని ఈ నెల 17న గ్రామంలో ఆవిష్కరిస్తున్నట్లు గ్రామస్తుడు కాశన్న గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా రావూరి ప్రకాశ్‌రావు, శంకరాచార్యులు హాజరవుతారని పేర్కొన్నారు.

రిజర్వాయర్ నిర్మాణ పనులు రద్దు చేయాలి

అచ్చంపేట రూరల్: ఉమామహేశ్వర ప్రాజెక్టు నిర్మాణంతో సన్న, చిన్న కారు రైతుల భూములు, ఇళ్లు కోల్పోయే ప్రమాదం ఉందని వెంటనే రిజర్వాయర్ నిర్మాణ పనులు రద్దు చేయాలని బల్మూర్ మండలంలోని బల్మూర్, అనంతవరం, మైలారం, అంబగిరి గ్రామస్తులు డిమాండ్ చేశారు. గురువారం అచ్చంపేటలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చేపట్టారు. అనంతరం ఆర్డీఓ గోపిరాంకు వినతిపత్రం అందజేశారు. రైతులు సీతారాంరెడ్డి, వెంకటస్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

అయోధ్య అక్షతల పంపిణీ

తెలకపల్లి: మండలకేంద్రంలో అయోధ్య రాముడి అక్షతలను గురువారం ఇంటింటికి పంపిణీ చేశారు. ట్రస్టు సభ్యులు శ్రీరాములు గౌడ్, ఉమాపతి ఆచార్యులు, నరేంద్రాచారి, సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

నాగర్‌కర్నూల్ క్రైం: మండలంలోని పెద్దాపూర్‌లో కావలి సిద్దయ్య ఈనెల9న ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఎంతకీ తిరిగిరాకపోవడంతో కుటుంబసభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో బాధిత కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రామలింగేశ్వరస్వామికి తైలాభిషేకం

వెల్దండ: మండలంలోని గుండాల అంబా రామలింగేశ్వరస్వామికి గురువారం అమావాస్య సందర్భంగా స్వామివారికి తైలాభిషేకం నిర్వహించారు. ఓ నమఃశివాయ నామస్మరణ మార్మోగింది. అదేవిధంగా స్వామివారిని విశేష అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. పురోహితులు, గ్రామస్తులుఉన్నారు.



పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో..



కల్వకుర్తిలో బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్యం

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జాగృతి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ సత్యం హాజరై మాట్లాడారు. సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు యశోదబాయి, జాగృతి అధ్యక్షురాలు పావని, హెచ్ఎం నిర్మలలు వ్యవహరించారు. కార్యక్రమంలో జాగృతి విభాగం నాయకులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని లింగసానిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, గాలిపటాలు పోటీలు నిర్వహించారు. హెచ్ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు ముగ్గులను ఆకర్శనీయంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో యోగా జిల్లా అధ్యక్షుడు అర్జున్ గౌడ్, ఉపాధ్యాయులు లక్ష్మి, రేవతి, కవిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని తాడూరు యూపీఎస్, గువ్వలోనిపల్లి పీఎస్ తదితర పాఠశాలల్లో సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు, కైట్ ఫెస్టివల్ పోటీలు ఏర్పాటు చేశారు. హెచ్ఎం కాలిక్, ఉపాధ్యాయులు వెంకట్రావ్, సుమిత్రాబాయి, గోపాలమ్మ, శ్యామల, గోపి, శ్రీలత, చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలను విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్వహించుకున్నారు. ముగ్గులు, గాలపటాల పోటీలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని పెద్దకార్పాముల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలో మొదటి బహుమతి భవ్య, రెండో బహుమతి చంద్రకళలు అందుకున్నారు. హెచ్ఎం రాఘవేందర్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రవళిక పాల్గొన్నారు.

కందనూలు: జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్, సీఎస్ఆర్ పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ పాఠశాల, కేకే రెడ్డి పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిద్దార్థ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్ సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. కేకే రెడ్డి పాఠశాల విద్యార్థులు హరిదాసు వేషధారణలో ఆకట్టుకున్నారు.



పెంట్లవెల్లి జెడ్పీ బాలికల పాఠశాలలో..



ఉప్పునుంతల మండలం గువ్వలోనిపల్లిలో..



తాడూరు మండలం మేడిపూర్ పాఠశాలలో

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

ఊర్కొండ: మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం ఎంపీపీ రాధ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా కొనసాగింది. మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు గాను ఒక్క సర్పంచ్ కూడా సమావేశానికి హాజరు కాలేదు. అదేవిధంగా జెడ్పీటీసీ సభ్యురాలు, వైస్ ఎంపీపీ, ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు గౌర్హాజరయ్యారు. వచ్చే నెలలో సర్పంచుల పదవీకాలం ముగియనున్నది. ఇదే వారికి చివరి సర్వసభ్య సమావేశం. ఇదిలా ఉండగా సమావేశంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ శాఖ ప్రగతి నివేదికలను సభకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యుత్ శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులన్నీ వెంటనే పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్, తహసీల్దార్ చిన్నకిష్టయ్య, వ్యవసాయాధికారి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు

చెత్త సేకరణకు ఆటోలు కొనుగోలు



నూతన చెత్త ఆటోలను చైర్మన్, కమిషనర్‌కు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో చెత్త సేకరణ కోసం ఆటోలు కొనుగోలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నూతన ఆటోలను కంపెనీ ప్రతినిధులు చైర్మన్ సత్యంకు అందజేశారు. ప్రతి వార్డుకు విధిగా చెత్త సేకరణకోసం ఆటోలు క్రమం తప్పకుండా వస్తాయని ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలన్నారు. వార్డు ప్రజలు సహకరించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం

కల్వకుర్తిరూరల్: మండలంలోని మీనాంబరంలో వెలసిన అతిపురాతన శివాలయంలో మాస శివరాత్రి, అమావాస్య సందర్భంగా గురువారం శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. స్వామి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త లక్ష్మీ భీంరెడ్డి దంపతులు పాల్గొన్నారు.



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

ఓటు హక్కుపై అవగాహన



విద్యార్థికి సిరా చుక్క వేస్తున్న ఉపాధ్యాయుడు

కోడేరు: మండలంలోని నర్సాయిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. గురవారం పాఠశాలలో ఓటు హక్కు కార్యక్రమంలో భాగంగా మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రజాప్రతినిధులను ఎలా ఎన్నుకుంటారో ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

21 నుంచి ఆల్ ఇండియా క్రికెట్ టోర్నీ

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో ఈనెల 21వ తేదీ నుంచి నుంచి సీవీకే ఆల్ ఇండియా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తునట్లు ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ కపిలవాయి చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి రఘురాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విన్నర్ జట్టుకు రూ. 3 లక్షలు, రన్నర్ జట్టుకు రూ.2లక్షలు అందజేస్తామని పేర్కొన్నారు. మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ టోర్నీని ప్రారంభిస్తారని వివరించారు. వివరాలకు సెల్: 9912830103, 9505151115 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

అచ్చంపేట రూరల్: మండలంలోని హాజీపూర్ చౌరస్తా మద్దికొండ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం గురూజీ కేతావత్ చందులాల్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, గణపతి పూజ, అభిషేకం, ఆకుపూజ, నవగ్రహాల పూజ, హనుమాన్ గాయత్రి హోమం, మంత్రపుష్పం తదితర పూజలు చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ తులసీరాం, గిరిజన సేవా సంఘం రాష్ట్ర నాయకుడు బీచ్యానాయక్, భక్తులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని ఆకుతోట అభయాంజనేయ స్వామి ఆలయంలో మార్గశిర అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ఆకుపూజ, అభిషేకం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



చెంచుపెంటలో వైద్యశిబిరం

అమ్రాబాద్: మండలంలోని మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కొమ్మెనపెంట, కొల్లంపెంటలో గురువారం చెంచులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్‌గా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి సుధాకర్, సూపర్‌వైజర్ మార్తమ్మ, తదితరులు ఉన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ



కల్వకుర్తి ఎల్లికల్ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల, తోటపల్లి, గుండూరు, ఎల్లికల్, రఘుపతిపేట గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన స్కాన్ అండ్ లర్నింగ్ పాఠ్య పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. 10వ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిజాముద్దీన్, జలాల్, రాంచంద్రయ్య గౌడ్, జంగయ్య గౌడ్, భాస్కర్, గౌసుద్దీన్, సుధాకర్‌రెడ్డి, వెంకటయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని పోతేపల్లి, రాచూర్ గ్రామాల్లో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్కాన్ అండ్ లర్న్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, జయమ్మ, నాయకులు ఉన్నారు.

తెలకపల్లి: మండలంలోని వట్టిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన జానపద కళాకారుడు నంద కిషోర్ గురువారం సొంత ఖర్చులతో విద్యార్థులకు గురుకుల పుస్తకాలతో పాటు గురుకుల పాఠశాలకు ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి నగదు కూడా అందజేశారు. సర్పంచ్ ఎత్తపు శృతి, ఎంపీటీసీ సభ్యురాలు ఉమాదేవి, ఉపసర్పంచ్ బిచ్చలు, హెచ్ఎం జయపాల్, బీఎస్పీ మండల అధ్యక్షుడు శివశంకర్, నందకిషోర్ తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు సుమతి, అనూష తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మండలంలోని మైలారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు కొల్లాపూర్ మహాదేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. మల్లయ్య, ఈశ్వర్, విష్ణు, హెచ్ఎం కుర్మయ్య, అగూరయ్య ఉన్నారు.

డైరీ ఆవిష్కరణ

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాలలో గురువారం నూతన సంవత్సర డైరీని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కిషోర్ ఆవిష్కరించారు. రైతుకు సంబంధించిన వివరాలు డైరీలో పొందుపర్చామని పేర్కొన్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, గౌసుద్దీన్, శేషి రెడ్డి, రామకృష్ణ, భాస్కర్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పాడి రైతులు

కల్వకుర్తి: పాడిరైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో ఆయనకు గురువారం కల్వకుర్తి పాడి రైతులు వినతిపత్రం అందజేశారు. శేఖర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీనివాస్, జంగారెడ్డి, దేవేందర్, లక్ష్మయ్యలు ఉన్నారు.

కమిషనర్‌కు వినతి

కొల్లాపూర్: పట్టణంలోని 11వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ రాజయ్యకు గురువారం వినతి పత్రం అందజేశారు. వార్డులో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, తాగునీటి పైప్‌లైన్ల నిర్మాణాలు చేపట్టాలని విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు బిజ్జ రమేష్, నిరంజన్, రమేష్‌నాయుడు, మహిపాల్, రామకృష్ణ తదితరులున్నారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి



పెద్దకొత్తపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

కొల్లాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో రేనాటి యుద్ధ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబన్న చిత్రపటానికి వడ్డెర సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండల వెంకటస్వామి మాట్లాడుతూ ఓబన్న స్ఫూర్తితో వడ్డెర కులస్తులు ముందుకెళ్లాలన్నారు. వడ్డెర సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు మాయని కురుమూర్తి, ఓర్సు వెంకటస్వామి, బీసన్న, నాయకులు గోవుల రాజు, తదితరులున్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకలను వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ కురుమూర్తి, వెంకటస్వామి, సుల్తాన్, బండల వెంకటస్వామి, లింగస్వామి, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆర్థికంగా ఎదగాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: దివ్యాంగులు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని సీడబ్ల్యూఓ వెంకటలక్ష్మి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాబూ జగ్జీవన్‌రావు భవనంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్, సిబ్బీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అర్హులైన దివ్యాంగులకు 27 మందికి రూ.25వేల ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్డీస్ ఫౌండేషన్ నిర్వాహకులు పీఎస్ శ్రీనివాస్, సిబ్బీ సభ్యులు రామకృష్ణ, జిల్లా కోఆపరేటివ్ రవీందర్ పాల్గొన్నారు.

మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళి



కొల్లాపూర్: భారత మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి వర్ధంతిని పట్టణంలోని శ్రీవాణి విద్యానిలయంలో గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి టీపీసీసీ నాయకులు రంగినేని జగదీశ్వరుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేదలకు దుస్తులు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. న్యాయవాది మధుసూధన్‌రావు, జమీల్‌అహ్మద్‌ఖాన్, వెంకటస్వామి, కిషోర్, నరేష్ ఉన్నారు.

బహుమతులు అందజేత



అచ్చంపేట రూరల్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో గురువారం రక్షిత మహిళా సొసైటీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన మహిళలకు అమ్రాబాద్ జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ బహుమతులు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, కమిషనర్ శ్రీహరిరాజు, కౌన్సిలర్ సునితారెడ్డి, చేపూరి జయమ్మ, గిరిజ, పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ల రాస్తారోకో

చారకొండ: మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై లారీ డ్రైవర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కొత్త జీఓను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వెంకటయ్య, మల్లేష్, రాములు, సూబాష్, నరేష్, యాదయ్య, జంగయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

మన్ననూర్: గ్రామంలోని జంగాల కాలనీ, అంబేద్కర్ కాలనీ, వేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో గురువారం జెడ్పీటీసీ అనురాధ హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు. మొత్తం రూ.4.50 లక్షల నిధులతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, వైస్‌ఎంపీపీ ప్రణీత, సుజాత, ఎంపీటీసీలు రహీం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి



నాగర్‌కర్నూల్‌లో బహుమతులు అందజేస్తున్న డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్

కందనూలు: స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్ అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జూనియర్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో హెచ్ఎం లత అధ్యక్షతన విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించారు. ముందుగా వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ శ్రీధర్, జూనియర్ రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ కుమార్, బ్లడ్ డొనేషన్ కన్వీనర్ రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతిని నిర్వహించారు. అనంతరం గాంధేయవాది డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ సాయిలత, జీవి రామకృష్ణ, సంతప్‌కుమార్, వాసుదేవ్, కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంతో పలు పాఠశాలల్లో వివేకానంద జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు కట్టా శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

తెలకపల్లి: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఏపీఎం నిరంజన్ అన్నారు. మండల కేంద్రంలో వీఓఏలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. నాగరాజు, సీసీలు నిరంజన్, వీఓఏలు అరుంధతి, ఉమ, రజిత, రేణుక, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ హైస్కూల్‌ను సందర్శించిన వైస్ చైర్‌పర్సన్

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ మోడల్ హైస్కూల్‌ను మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మహిమూదాబేగం గురువారం సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతి, సౌకర్యాల గూర్చి తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు ఖాదర్‌పాషా, ఉపాధ్యాయులు రాంచందర్‌రావు, మహిమూద్, రామన్‌గౌడ్ న్నారు.

'ముద్ర' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

లింగాల: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ముద్ర' యోజన పథకాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ మేనేజర్ మోహన్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐలో ఖాతాదారులకు ముద్ర రుణ సదుపాయంపై మేనేజర్ అవగాహన కల్పించారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

కొల్లాపూర్: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. కోరం లేకపోవడంతో సమావేశాన్ని శుక్రవారానికి వాయిదా వేసినట్లు ఎంపీడీఓ చెన్నమ్మ తెలిపారు.